www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 29, జనవరి 2026 పేజీలు:4

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పిలుపు





2

# మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూర్‌లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

## ౬వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పెద్దగాని కళావతి సోమన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

## తొర్రూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పాలకుర్తి ఎంఎల్ఏ యశస్వినీరెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 28:

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో ౬వ వార్డులో శుభారంభంగా కొబ్బరికాయ కొట్టి కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రచార తొలి రోజున ౬వ వార్డులో విస్తృతంగా పర్యటించి, ఇంటింటా తిరుగుతూ, వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెద్దగాని కళావతి సోమన్న గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

మిగతా 2లో..



# ముల్కనూర్‌లో వైభవంగా సారలమ్మ జాతర ప్రారంభం

## గద్దెలపై కొలువుదీరిన సారలమ్మ..

## నేడు కొలువుదీరనున్న సమ్మక్క..





భీమదేవరపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 28:

మండలంలోని ముల్కనూర్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క–సారలమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం గిరిజన సంప్రదాయం ప్రకారం కోయ పూజారులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో సారలమ్మ గద్దెపై కొలువుదీరారు. భక్తుల జయజయధ్వా నాలు, శివసత్తుల పూనకాల మధ్య సారలమ్మకు ఘన స్వాగతం పలికారు. సారలమ్మ గద్దెకు చేరుకోవడంతో భక్తులు పెద్ద సంఖ్యలో

మిగతా 2లో..





# మున్సిపాలిటీ ఎన్నికల్లో తొర్రూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. పెద్దగాని సోమన్న, వారి సతీమణి కళావతి గతంలో తొర్రూరు గ్రామానికి సర్పంచ్‌లుగా సేవలందించారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై అవగాహనతో, సేవాభావంతో పనిచేసిన వారిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. మళ్లీ ఒక్కసారి అవకాశం కల్పిస్తే, ప్రజలకు మరింత అంకితభావంతో సేవ చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, ప్రతి వార్డుకు సమాన న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.






# ముల్కనూర్‌లో వైభవంగా సారలమ్మ జాతర ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ప్రాంగణమంతా భక్తుల సందడితో మార్మోగింది. సారలమ్మ గద్దెకు చేరే క్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముల్కనూర్–ఎల్కతుర్తి సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదే జాతరలో భాగంగా నేడు (గురువారం) సమ్మక్క దేవత కొలువు దీరనుండడంతో భక్తుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని జాతర కమిటీ తెలిపింది. సమ్మక్క రాకతో జాతర ఉత్సవాలు పరాకాష్టకు చేరనున్నాయి. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య, గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, జాతర కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.






# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పిలుపు

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జనవరి 28:**

మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లను అత్యదిక మెజారిటీతో గెలిపించాలి అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా, వినూత్నంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ముందస్తుగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి. ప్రత్యేకమైన శైలిలో ప్రచారం నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రచారంలో భాగంగా వారు స్వయంగా దోశలు వేస్తూ, వ్యాపరస్థులను రోడ్డు పక్కన ఉన్న చిన్న వ్యాపారులను, హోటల్ యజమానులను, కార్మికులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. సాధారణ రాజకీయ ప్రచారానికి భిన్నంగా, ప్ర జలతో నేరుగా కలిసిమెలిసి మాట్లాడటం, వారి సమస్యలను తెలుసుకోవడం ఈ ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యే ఈ సరళమైన, ప్రజానుకూల శైలి వ్యాపారులు-ప్రజల్లో విశేష స్పందనను రాబట్టింది. ప్రచార తొలి రోజున 14వ వార్డులో విస్తృతంగా పర్యటించిన యశస్విని రెడ్డి, మెయిన్ రోడ్డు పరిధిలోని వ్యాపారస్తులను కలుసు కుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోమా రజిని రాజశేఖర్ నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇస్తూ, మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, వ్యాపారులకు మరింత సహకారం అందించే విధానాల పై స్పష్టత ఇచ్చారు. ఎమ్మెల్యే వినూత్న ప్రచారం, అభ్యర్థి పట్ల ఆమె చూపిన నిబద్ధతతో 14వ వార్డులో ప్రచార వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాం గ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.






# నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం

- ఘనంగా ప్రారంభమైన శ్రీ కోదండరామ ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 28:**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం భక్తులకు నేత్రపర్వంగా నిలిచింది. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. కళ్యాణ ఘట్టం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తి వాతావరణంతో మారుమోగింది. ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనున్న పదవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, భజనలు, హరికథలు, సంగీత–నాట్య కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు



నిర్వహించనున్నట్లు కావేరి సీడ్స్ అధినేత గుండవరపు వనజ భాస్కరరావు దంపతులు తెలిపారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి గట్ల నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్, భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి దంపతులు, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ సిక ప్రదీప్ దంపతులు, బొల్లోన్‌పల్లి గ్రామ సర్పంచ్ బుల్లి మానస ప్రశాంత్ దంపతులు తదితర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, గ్రామ పెద్దలు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయగా, నిర్వాహకులు క్రమబద్ధమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ వేడుకలతో గట్ల నర్సింగాపూర్ గ్రామం మొత్తం భక్తిశ్రద్ధలతో, ఉత్సవ వాతావరణంతో కళకళలాడుతోంది.

# కృత్రిమ గర్భధారణతోనే మేలైన పశుసంపద

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జనవరి 28:**

కృత్రిమ గర్భధారణ పద్ధతులను పాటించడం ద్వారానే రైతులకు లాభదాయకమైన, మేలైన పశుసంపద సాధ్యమవుతుందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి. రాజశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. అనంతరం విజయ డైరీ చైర్మన్ రాసాల సమ్మయ్య, మేనేజర్ సీహెచ్. రమేష్, సర్పంచ్ దంతాలపల్లి పరశురాములుతో కలిసి ఆయన మాట్లాడారు. పాడి రైతులు పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గాలికుంటు వ్యాధి వంటివి సోకకుండా ముందస్తు టీకాలు వేయించాలని సూచించారు. పశువుల్లో యద లక్షణాలను రైతులు ముందుగానే గుర్తించి, సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించాలని కోరారు. తొర్రూరు విజయ పాల శీతలీకరణ కేంద్రంలో ఆడ దూడలు మాత్రమే పుట్టేలా చేసే సెక్స్ సార్టెడ్ సెమెన్ తో పాటు నాణ్యమైన గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిబిరంలో పాల్గొన్న రైతులకు మినరల్ మిక్చర్, నట్టల మందు, మరియు క్యాల్సియంను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు కేశబోయిన మల్లయ్య, పల్లె కొమురమల్లు, ఎల్ఎస్ఏ అనిల్, గోపాలమిత్ర సూపర్వైజర్ అనిల్, గోపాల మిత్రులు వెంకన్న, చంద్రశేఖర్, పాడి రైతులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్‌లో చేరికలు

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జనవరి 28:**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని త్వరలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా సర్వే పోలీస్ వెంకన్న, ముద్దసాని వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరిన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుండి ఇంచార్జిలు, స్థానిక పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మిరియాల శ్రీనివాస్‌రెడ్డి

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 28:**

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని 12వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి మిరియాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ తరఫున 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు పట్టణాలను ఏమాత్రం పట్టించుకోలేదని దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆయన తెలిపారు. నామినేషన్ దాఖలులో ఆయన సతీమణి ప్రభావతి, కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## మల్లునందినిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**(నేటి ఫోకస్‌న్యూస్), భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-జనవరి 28:**

హైదరాబాద్‌లోని సుహాస్ ప్రాజెక్ట్స్ ఆఫీసులో నిర్వహించిన ప్రతేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క సతీమణి శ్రీమతి మల్లు నందిని విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మర్యాదపూర్వకగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి పుష్పగుచాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సుహాస్ ప్రాజెక్ట్స్ చైర్మన్ శ్రీమతి. శ్రీ. సమ్మినేని సుజాత – కృష్ణ మిత్రులు అలి, ప్రసాద్, యాదన్న, జశ్వంత్, మహేందర్, నకుల్ మొదలగు వారు పాల్గొన్నారు.





## అవినీతి లేని పాలన, సంపూర్ణ అభివృద్ధి బీజేపీకే సాధ్యం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పటాన్‌చెరు నియోజకవర్గం ఇంచార్జి అడెల్లి రవీందర్

**(నేటి ఫోకస్‌న్యూస్)-భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-జనవరి 28:**

నరేంద్ర మోడీ నాయకత్వంలో భా రత దేశం విశ్వగురుగా మారనుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ పేర్కొన్నారు. ఇంద్రేశం ము న్సిపాలిటీ ఎన్నికల సమావేశం ఇంద్రేష న్ కన్వీనర్ జగనరెడ్డి అధ్యక్షతన జరిగిం ది. ఇట్టి సమావేశానికి హాజరై మార్గద ర్శనం చేశారు. ఈసందర్భంగా మాట్లా డుతూ.. ఇంద్రేశం సంపూర్ణంగా అభివృ ద్ధి చెందాలంటే అవినీతి లేని పాలనా జరుగలంటే బీజేపీ ని గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయుకత్వంలో పట్టణాలు గ్రామాలు అభివృద్ధి దిశలో వెళ్తున్నాయని ప్రజలకు ఈ విషయము పై జాగృతం చేయాలనీ పేర్కొన్నారు. ఇంద్రేశం ప్రభారీ శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రజలతో మమేకమై ప్రజల మనసు గెలి స్తే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు సాధ్యమని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచే యాలని సూచించారు. ఇంద్రేశం పార్టీ ఇంచార్జి సందేళ్ల ఆంజనేయులు మాట్లా డుతూ.. ప్రతి కార్యకర్తకు బీజేపీ అండ గా ఉంటుందని బీజేపీ గెలుపు సాధ్యమ ని కష్టపడి పనిచేయాలని సూచించారు. శివారెడ్డి హర్షరెడ్డి మాట్లాడుతూ ఇంద్రే శం గడ్డపై బీజేపీ గెలుపునకు కృషిచేస్తా మని తెలిపారు. ఈకార్యక్రమంలో జగన రెడ్డిరవి ధనుంజయ్ గౌడ్ రాజు కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజున దాఖలు

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జనవరి 28:**

మహబూబాబాద్ జిల్లాలోని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక 17వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గుగులోత్ నరేష్ తన నామినేషన్ దాఖలు చేసేందుకు దాదాపు 2000 మంది పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రం వరకు ఘనమైన ర్యాలీగా చేరుకున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో గుగులోత్ నరేష్‌కు 17వ వార్డ్ మాజీ వార్డ్ కౌన్సిలర్ యాళ్ల పుష్పలత రెడ్డి ప్రతిపాదకురాలిగా వ్యవహరించారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, శంకర్ నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, యాళ్ల మురళీధర్‌రెడ్డి, PACS మాజీ ఛైర్మన్ నాయని రంజిత్, మార్కెట్ వైస్ ఛైర్మన్ సుదగాని మురళి, పార్టీ సీనియర్ నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి, లునావత్ అశోక్, దారా యాదగిరిరావు, కొండ్రు ఏల్లయ్య ముఖ్య నాయకులు,పార్టీ సీనియర్ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ల తొలి రోజునే ఇంత భారీ స్థాయిలో ప్రజా సమీకరణతో బిఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో పార్టీలో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా గుగులోత్ నరేష్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కె.సి.ఆర్ నాయకత్వంలో పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులే తన గెలుపుకు నిదర్శనమని, ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా విజయం సాధిస్తానని తెలిపారు.







# ప్రచారం ప్రారంభించిన 3వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి చిరు

**(నేటి పోకస్‌న్యూస్)-బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-జనవరి 28:**

సదాశివపేటలోని మూడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చిరు ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో మూడవ వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని, వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని ఓటర్లకు హామీ ఇవ్వడం జరిగింది. వార్డులో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజు, భాస్కర్, ప్రేమ్ సాగర్, మోహన్ కృష్ణ, మని, లాజర్, నితిన్, దిలీప్, భరత్, విజయ్, మహేష్, జావిద్, మజీద్ ,ప్రేమ్ కుమార్ తును, సుధాకర్, లడ్డు, సద్దాం, సత్యానందం, నరేష్, చిరు యువసేన సైనికులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారుల అరెస్టు

## రిమాండ్‌కు తరలింపు: సీఐ నాగార్జున

**కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 28:**

అధిక ఆదాయం ఆశించి గంజాయి విక్రయిస్తున్న లిట్టు మాలిక్, అభిమన్యు మాలిక్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్వకుర్తి సీఐ నాగార్జున తెలిపారు. కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ నాగార్జున మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాల మేరకు గంజాయి పై పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 27వ తేదీన ఊరుకొండ పేట గ్రామ శివారులో గల సూర్య లతా స్పిన్నింగ్ మిల్ కు సమీపంలోని చెట్ల పొదలలో ఇద్దరు వ్యక్తులు ఎరుపు, నలుపు రంగుల టీ షర్ట్ లను ధరించి చేతిలో ఒక బ్యాగుతో అనుమానస్పదంగా తిరుగుతున్నారని నమ్మదగిన సమాచారంతో ఊరుకొండ ఎస్సై అనుమానాస్పద వ్యక్తుల వద్దకు వెళ్తుండగా పోలీసులను చూసి వారు పారిపోవడానికి ప్రయత్నించగా ఉరుకొండ ఎస్సై తన సిబ్బందితో వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. వారిని విచారించగా ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లా గర్మతి, బంపుర గ్రామాలకు చెందిన లిట్టు మాలిక్, అభిమన్యు మాలిక్ లు గా గుర్తించమన్నారు. ఇద్దరు వ్యక్తులు సూర్య లతా స్పిన్నింగ్ మిల్లు లో స్పిన్నింగ్ మిషన్ ఆపరేటర్లుగా పనిచేస్తున్నారని వాళ్ళ రాష్ట్రంలో గంజాయి తక్కువ రేటుకు దొరుకుతుందని ఇక్కడ ఎక్కువ డిమాండ్ ఉందని ఎలాగైనా గంజాయి తీసుకు వచ్చి ఇక్కడ విక్రయించి ఎక్కువ లాభాలు సంపాదించుకోవాలన్న ఉద్దేశంతో వాళ్ళిద్దరూ మాట్లాడుకుని ఈనెల 15వ తేదీన అభిమన్యు మాలిక్ తన సొంత గ్రామానికి పోతుండగా లిట్టు మాలిక్ అతనికి 20000 వేలు ఇచ్చి గంజాయి తీసుకొని రామనడంతో ఈనెల 23వ తేదీన తెడి బజార్ కంపాడ గ్రామంలో చాచా వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి ఎవరికి అనుమానం రాకుండా బస్సులో హైదరాబాద్ వచ్చి అక్కడి నుండి స్పిన్నింగ్ మిల్ దగ్గరికి చేరుకొని లిట్టికి ఫోన్ చేయడంతో మిల్లు పరిసర ప్రాంతంలో గల చెట్ల పోదాలలో గంజాయి బ్యాగును దాచిపెట్టి సమయం దొరికినప్పుడల్లా గంజాయి అవసరమైన వారికి ఎక్కువ లాభాలకు విక్రయిస్తుండేవాడు అన్నారు. ఈనెల 27వ తేదీన గంజాయి కోసం ఎవరైనా వస్తే అమ్ముకుందామని బయటికి రావడం తో ఊరుకొండ పోలీసులు వారిని పట్టుకోవడం తో వారి వద్ద గల రెండున్నర కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్సై కృష్ణదేవ, కానిస్టేబుల్ హర్ష తిరుపతయ్య లను జిల్లా ఎస్పీ అభినందించారని సీఐ తెలిపారు.

